క్లుప్తంగా

విద్యార్థులకు కిట్ల పంపిణీ



జనగామ: బీహార్ రాష్ట్రం పాట్నాలో ఈ నెల10 నుంచి 12వ తేదీ వరకు జరిగే 18వ జాతీయ స్థాయి అంతర్ జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా నుంచి ఎంపికైన విద్యార్థులకు సోమవారం కిట్లను పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణ గౌడ్ ట్రాక్ సూట్లు, స్పోర్ట్స్ కిట్లతో పాటు ట్రావెలింగ్ బ్యాగులను అందించారు. జిల్లా యువజన, క్రీడాధికారి గోపాలరావు, అథ్లెటిక్స్ ప్రతినిధులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్, గంగిశెట్టి మనోజ్ కుమార్, ఫెూర్ సింగ్, శాంసంన్, హనుమంతరావు ఉన్నారు.

ఆర్థికసాయం

రఘునాథపల్లి: జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థికి కడియం యువసేన నాయకులు రూ.10వేల ఆర్థికసాయం సోమవారం అందజేశారు. వెల్ది గ్రామానికి చెందిన క్లెం నవీన్ బీహార్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి 1600 పరుగుపందెం పోటీలకు ఎంపికై వెళ్లే స్థోమత లేదని గుర్తించి ఆర్థిక సాయాన్ని అందించారు. కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు నాగరాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ హఫీజ్, శ్రీకాంత్, యాట అశోక్, విజయ్, సంపత్‌రాజు ఉన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతి



జనగామ రూరల్: జిల్లా కేంద్రంలో ఆకాశవాణి ఎఫ్ఎమ్ కేంద్రం ఏర్పాటు చేయాలని కవులు , కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక కన్వీనర్ జి.కృష్ణ మాట్లాడుతూ జిల్లా ప్రజలు ఎంతగానో ఎఫ్ఎమ్ కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. సోమనర్సింహాచారి, రాజు యాదగిరి, నర్సయ్య, ప్రభాకర్, రెడ్డి రత్నాకర్ రెడ్డి, సాయికిరణ్, రాజేంద్ర ప్రసాద్, నరేష్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి

జనగామ రూరల్: జనగామ మండలంలోని యశ్వంతాపూర్‌లో ప్రభుత్వం డబుల్‌బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని మహిళలు కోరారు. ఈ మేరకు సోమవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కి వినతిపత్రం అందజేశారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రవీణ్, బొట్ల మహేష్, ప్రకాష్, రవి, శ్రీధర్, భాగ్య, రాజ్య లక్ష్మి, రాణి, అనిత, లీల పాల్గొన్నారు.

షర్మిల పాదయాత్రకు తరలిన శ్రేణులు

దేవరుప్పుల: జిల్లాలోనే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం కరుణాపురం నుంచి ప్రారంభమయ్యే వైఎస్సార్‌టీపీ అధినేత్రి షర్మిల పాదయాత్రకు మండలంలోని పలు గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి నేతృత్వంలో ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్‌టీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు ఊరడి శ్రీనివాస్, పాలకుర్తి మండల యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్విజ్‌పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పాలకుర్తి టౌన్: క్విజ్ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన సుధా టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి క్విజ్ పోటీలకుఎంపికయ్యారు. మార్గం హేమలత ట్రస్ట్, లయన్స్ క్లబ్ పాలకుర్తి ఆధ్వర్యంలో సుధా టెక్నో స్కూల్‌లో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుధా టెక్నో స్కూల్, చెన్నూరు, బమ్మెర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు.

ఎన్నిక

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ ఘన్‌పూర్ యూనిట్ కమిటీని సోమవారం డివిజన్ కేంద్రంలో ఎన్నుకున్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై.రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో ఘన్‌పూర్ యూనిట్ అధ్యక్షుడిగా ఎం డీ.దస్తగిరి, ప్రధాన కార్యదర్శి కె.భిక్షపతి, గౌరవ అధ్యక్షుడిగా వి.గోపాల్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా టి.మల్లేశం, కూరెల్లి కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి టి.భిక్షపతి, కోశాధికారి ఎం.రాంరెడ్డి, కార్యదర్శులుగా ఎం .ఉపేందర్, ఆర్.దేవమ్మ, మహిళా కార్యదర్శిగా సరిసృజ, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా వెంకటయ్య, గోపాల్‌రెడ్డి, వైకుంఠం, మనోహర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు దస్తగిరి, భిక్షపతి మాట్లాడారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

జఫర్‌గఢ్: జఫర్‌గఢ్ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై స్టేషన్‌ఘన్‌పూర్ డీఎల్‌పీఓ వెంకటప్రసాద్ సోమవారం విచారణ చేపట్టారు. పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదుదారులు, సర్పంచ్, ఉప సర్పంచ్, సంబంధిత అధికారుల సమక్షంలో రికార్డులను పరిశీలించి విచారణ జరిపారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలి

జఫర్‌గఢ్: పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. అనంతరం ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి షబాన మాట్లాడుతూ పేదలు ఇళ్లు, ఇంటి స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఏళ్లు గడుస్తున్నా పేదలకు ఇంటి స్థలాలు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వం తక్షణమే బడ్జెట్‌లో పేదలు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు



జఫర్‌గఢ్: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు గుండె బోయిన రాజు, రాపర్తి లక్ష్మి, రాపర్తి శోభ, నక్క యాకన్న, వడ్లకొండ సుధాకర్, యాతం సమ్మయ్య, వేల్పుల రాములు, చిన్నరాములు, అకుల సారంగంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

రూ.5 లక్షలు ఇవ్వాలి

జనగామ రూరల్: పేదలకు స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇచ్చి వారిని ఆదుకోవాలని సీఐటీయూ, ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్‌లో అందజేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి అహల్య, రజిత, బ్లెసింగ్‌టన్, మల్లేష్, వరలక్ష్మి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గడపగడపకూ తీసుకెళ్తాం



విలేకరులతో మాట్లాడుతున్న ఇందిర

స్టేషన్‌ఘన్‌పూర్: హాథ్ సే హాథ్ జోడో యాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీని గడపగడపకూ తీసుకెళ్తామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. ములుగు జిల్లా మేడారం నుంచి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో పాదయాత్రకు సింగపురం ఇందిర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో సోమవారం ఘన్‌పూర్ నుంచి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ముందుగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజా సమస్యల్ని నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రణాళికయే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, రఘునాథపల్లి ఎంపీపీ మేకల వరలక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.

మాణిక్‌ఠాక్రేను కలిసిన ఇందిర

ఏఐసీసీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే, రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని సమస్యలు, పార్టీ పరిస్థితులపై వారితో చర్చించారు.

ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్

రఘునాథపల్లి: తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ పార్టీ మోసం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని అయ్యవారిగూడెంలో సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పారునంది వెంకటస్వామి అధ్యక్షతన పార్టీ జెండాను ఎగురవేశారు. జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ లింగాజి, ఎంపీపీ మేకల వరలక్ష్మి, నరేందర్, కీసర దిలీప్‌రెడ్డి, కొండెల్లి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

జనగామ రూరల్: జిల్లా కేంద్రంలోని ధర్మకంచ గిరిజన బాలుర హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యుడు అజ్మీరా సురేష్ నాయక్ అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్‌ను సందర్శించి మాట్లాడారు. విద్యార్థులకు మెనూ పాటించడం లేదని, కనీసం బాత్రూంలకు డోర్‌లు కూడా లేవని తెలిపారు. తేజావత్ గణేష్, రాంప్రసాద్, భరత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ, కంఠమహేశ్వరస్వామి బోనాలు

చిల్పూరు: చిన్నపెండ్యాలలో నిర్వహిస్తున్న శ్రీ కంఠ మహేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన సోమవారం కంఠమహేశ్వరస్వామి, ఎల్లమ్మ బోనాలను గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ తాళ్లపల్లి ఉమసమ్మయ్య, నిర్వాహకులు తాళ్లపల్లి సాంబయ్యవెంకటేశ్వర్లు, పూజారి రాజు, మోహన్, రామనారాయణ, కోశాధికారి క్రాంతికుమార్, బాలమల్లు, మొగిళి ఉన్నారు.

సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు తీసుకోండి



మాట్లాడుతున్న అశోక్‌కుమార్

దేవరుప్పుల: పదేళ్ల లోపు బాలికల ఉజ్వల భవిష్యత్ కోసం భారత ప్రభుత్వం తపాలశాఖ ఆధ్వర్యంలో కల్పించిన సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను తీసుకోవాలని పోస్టల్ శాఖ జనగామ ఇన్‌స్పెక్టర్ పి.అశోక్ కుమార్ సూచించారు. సోమవారం ఆయన స్థానిక పోస్టాఫీసులో మాట్లాడుతూ.. కేవలం రూ.250 చెల్లించి అకౌంట్ తీయడం వల్ల ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు, రాయితీలు పొందవచ్చని అన్నారు. పోస్టు మాస్టర్ రవికుమార్, సిబ్బంది ఖలీల్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘన్‌పూర్ కాంగ్రెస్‌లో విభేదాలు

- సింగపురం ఇందిర, దొమ్మాటి సాంబయ్య వర్గీయుల వాగ్వాదం

స్టేషన్‌ఘన్‌పూర్: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో గత కొంతకాలంగా చాపకింద నీరులా విస్తరిస్తున్న అంతర్గత వర్గ విబేధాలు సోమవారం బహిర్గతమయ్యాయి. స్థానిక బస్టాండ్ సమీపాన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య వర్గీయుల మధ్య వాగ్వావాదం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఇందిర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయగా, సాంబయ్య ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు. అనంతరం గత కొంత కాలంగా ఇరువురి వర్గీయుల మధ్య విబేధాలు అంతర్గతంగా చోటుచేసుకుంటున్నాయి. పార్టీ కార్యక్రమాలు ఎవ్వరికీ వారే వేర్వేరుగా చేసుకుంటున్నారు.



వాగ్వాదం చేసుకుంటున్న ఇరు వర్గీయులు

అయితే సోమవారం రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు ఘన్‌పూర్‌లో వేర్వేరుగా రెండు గ్రూపులుగా స్థానిక బస్టాండ్ వద్దకు చేరుకున్నారు. అయితే అప్పటికే అక్కడికి చేరుకున్న దొమ్మాటి వర్గీయులు బస్టాండ్ వద్ద పార్టీ జెండా ఆవిష్కరించే కార్యక్రమం కోసం జెండా కర్రను ఏర్పాటు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఇందిర వర్గీయులు వారితో వాగ్వావాదం చేశారు. కాగా, బస్టాండ్ వద్ద దొమ్మాటి తన వర్గీయులతో కలిసి రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీలో వర్గ విబేధాలు మరోసారి బహిర్గతం అయ్యాయి.

రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం

జనగామ: హాథ్ సే హాథ్ జూడో అభియాన్ యాత్రలో భాగంగా ములుగు జిల్లా నుంచి తలపెట్టిన యాత్రలో భాగంగా సమ్మక్క–సారాలమ్మ దర్శనం కోసం వెళ్లన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి జనగామ జిల్లాలో సోమవారం అపూర్వ స్వాగతం లభించింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో వందలాదిగా తరలి వచ్చిన పార్టీ శ్రేణులు నెల్లుట్ల బైపాస్ వద్ద రేవంత్‌రెడ్డికి స్వాగతంపలికి శాలువాతో సత్కరించారు. రాష్ట్ర, జిల్లా నాయకులు వేమెళ్ల సత్యనారాయణరెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, చారబుడ్ల రాందయాకర్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్, చింతకింది మల్లేశం, శివరాజ్, గంగం బుచ్చిరెడ్డి, నర్సింగరావు ఉన్నారు.

ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: ములుగు జిల్లా మేడారం నుంచి ప్రారంభించిన హాథ్ సే హాథ్ జోడో యాత్రకు వెళ్తున్న టీపీసీసీ అధ్యక్షుడు, మల్కాజిగిరి ఎంపీ రేవంత్‌రెడ్డికి డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సమీపాన టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, కొలిపాక సతీష్, చింత ఎల్లయ్య, కత్తుల కట్టయ్య, నీల రాకేష్, బొజ్జ సమ్మయ్య, గోనెల ఎల్లయ్య, నాగబండి సంతోష్, కత్తుల కట్టయ్య, నీల వెంకటేశ్వర్లు, దొంత శ్రీనివాస్, నీల వీరస్వామి, కుంభం ఉపేందర్ పాల్గొన్నారు.



జనగామ: రేవంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న జంగా రాఘవరెడ్డి తదితరులు

గో ఆధారిత వ్యవసాయం మేలు



లేగదూడలను పంపిణీ చేస్తున్న మహేష్‌అగర్వాల్

స్టేషన్‌ఘన్‌పూర్: గో ఆధారిత వ్యవసాయం ఎంతో మేలు అని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌అగర్వాల్ అన్నారు. శివలింగం గోశాల సేవాసంఘం ఆధ్వర్యంలో మండలంలోని సముద్రాలలో 10 మంది రైతులకు ఉచితంగా లేగదూడల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల గోవుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కొమురంభీమ్ జిల్లా గోరక్ష సమితి అధ్యక్షురాలు, ఆఫీస్ సూపరిండెంట్ దుర్గం రోజా, సముద్రాల సర్పంచ్ గుండె విమలనర్సయ్య, ఫెడరేషన్ కార్యదర్శి ఎం.కరణ్, సభ్యుడు ఎల్.రమేష్ పాల్గొన్నారు.

వేలం ఆదాయం రూ. 7.98 లక్షలు

చిల్పూరు: కొబ్బరి కాయలు, పూజా సామగ్రి, గండ దీపం నూనె సేకరించేందుకు వేలం పాటకు రూ.7.98 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, దేవాదాయ శాఖ టెండర్ల పర్యవేక్షణ అధికారి శేఖర్, ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలిపారు. మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట ఆలయానికి సంబంధించి వివిధ వస్తువులకు సోమవారం ఆలయ ప్రాంగణంలో సీల్డు టెండర్ కం వేలంపాట నిర్వహించారు. కేవలం కొబ్బరి కాయల వేలంను పాలకుర్తికి చెందిన పుట్ట ఆంజనేయులు గతంలో కంటే రూ.22వేలు ఎక్కువగా పాడి దక్కించుకున్నారు. అంగడి పశువిక్రయాల రహదారి, దుకాణాల పన్నులకు గతం కంటే తక్కువ వేలం వచ్చినందున వాయిదా వేయడం జరిగిందన్నారు. వేలంలోఎలాంటి గొడవ జరగకుండా ఎస్సై వినయ్‌కుమార్, ఏఎస్సై జయకుమార్ బందోబస్తు నిర్వహించారు. సిబ్బంది రమేష్, వీరన్న, మల్లికార్జున్, ధర్మకర్తలు సంపత్‌రాజు పాల్గొన్నారు.



వేలం నిర్వహిస్తున్న అధికారులు

అంగడిలో సౌకర్యాలు కల్పించకుండానే వేలం

చిల్పూర్: చిల్పూరుగుట్ట ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న ఇష్టానుసారం వ్యవహరిస్తూ, అంగడిలో ఎలాంటి మౌలిక సౌకర్యాలు కల్పించకుండానే వేలం పాట పూర్తి చేశారని.. ఇది సరికాదని సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట ఆలయంలో సోమవారం నిర్వహించిన వేలం పాటకు సర్పంచ్ పలువురు గ్రామస్తులతో హాజరై మాట్లాడారు. పన్నీరు అశోక్, సునీల్, వెంకన్న, రాజయ్య ఉన్నారు.

‘కంటివెలుగు’ దేశానికే ఆదర్శం

కొడకండ్ల: పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ సారథ్యంలో పాలన అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కంటివెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎంపీపీ జ్యోతి అన్నారు. సోమవారం రామేశ్వరం గ్రామపంచాయతీలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. సర్పంచ్, ఎంపీటీసీలు రాములు, మణెమ్మ, సోమేశ్వర్‌రావు ఉన్నారు.

‘కంటి వెలుగు’ను వినియోగించుకోవాలి

బచ్చన్నపేట: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి అన్నారు. సోమవారం కంటివెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించి పలువురికి అద్దాలను అందజేసి మాట్లాడారు. మండల వైద్యాధికారి సిద్దార్థరెడ్డి, ఉపసర్పంచ్ కొండ హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట సీపీఎం ధర్నా

జఫర్‌గఢ్: వ్యవసాయ బోరు బావులకు విద్యుత్‌ను అంతరాయం లేకుండా ఇవ్వాలని సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులతో కలిసి సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ మేరకు విద్యుత్ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం సీపీఎం మండల కమిటీ సభ్యుడు వడ్లకొండ సుధాకర్ మాట్లాడారు. నాయకులు రాములు, యాకయ్య, షబాన, రోజ, గంగరాజు, రవి, యాతం సమ్మయ్య, రజిత, లక్ష్మి పాల్గొన్నారు.

ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెడుతున్న ‘మోదీ’

జనగామ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాని గ్రూపుల్లో ప్రభుత్వ రంగ సంస్థల పెట్టుబడులను మళ్లించి ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతుందని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అన్నారు. అదాని సంస్థల్లో పెట్టుబడులను నిరసిస్తూ ఏఐసీసీ, టీపీసీసీ, పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు సోమవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట నిరసన తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధర్మసంతోష్‌రెడ్డి మాట్లాడుతూ భారత్ జోడో యాత్రతో దేశాన్ని ఏకం చేయడానికి రాహుల్ గాంధీ ప్రయత్నం చేస్తుంటే, మోదీ దేశాన్ని ప్రైవేట్ సంస్థలకు తాకట్టు పెడుతుందన్నారు. కౌన్సిలర్ వంగాల కళ్యాణిమల్లారెడ్డి, నాయకులు వంగాల మల్లారెడ్డి, రాజశేఖర్, కట్టకృష్ణ, రంగు రవి, ఎండి మాజీద్, రాజిరెడ్డి, రామకృష్ణ, మధు, ఎండి సర్వర్ ఉన్నారు.



ఎస్‌బీఐ ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చైర్మన్ రాము

కొడకండ్ల: శరీర దారుఢ్యం, మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని మార్కెట్ చైర్మన్ పేరం రాము, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పసునూరి మధుసూదన్ అన్నారు. సోమవారం బోడతండలో రెండు జిల్లాల స్థాయి కబడ్డీ క్రీడలను వారు ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు తమలోని నైపుణ్యాన్ని చాటుకొనేందుకు ఇలాంటి క్రీడోత్సవాలు ఎంతో దోహదపడుతాయని, స్నేహపూర్వక వాతావారణంలో క్రీడలను నిర్వహించుకోవాలని కోరారు. సర్పంచ్ రమాదేవి, బీఆర్ఎస్ యూత్ నాయకుడు సతీష్‌గౌడ్, నారాయణరెడ్డి, శ్రీనునాయక్, నరేందర్, భిక్షపతి, భారతి పాల్గొన్నారు.

ప్రజారంజకమైన బడ్జెట్‌తో తెలంగాణ అభివృద్ధి

దేవరుప్పుల: తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ప్రజారంజకమైన బడ్జెట్‌తో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ అన్నారు. సోమవారం మండలం కేంద్రంలోని సూర్యాపేట రహదారిపై అసెంబ్లీ బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు బాణాసంచాకాల్చి సంబరాలు జరుపుకున్నారు. బస్వ మల్లేష్, పల్ల సుందర్‌రామిరెడ్డి పాల్గొన్నారు.

కొడకండ్ల: రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజామోదయోగ్యమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టి పేదల పక్షపాతిగా నిల్చిందని ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకయ్య, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ అన్నారు. ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయం ఎదుట సంబరాలు చేశారు.

వసతులు లేక ఇబ్బందులు

రఘునాథపల్లి: మండలంలోని సంక్షేమ వసతి గృహాలతో పాటు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ అన్వర్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. సంక్షేమ వసతి గృహాల్లో సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనల కార్యక్రమాలు చేపడ్తామన్నారు. లవకుమార్, అజిత్ పాల్గొన్నారు.

కెపాసిటర్లు బిగించుకోవాలి

జఫర్‌గఢ్: రైతులు తమ విద్యుత్ వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లను బిగించుకోవాలని స్టేషన్ ఘన్‌పూర్ విద్యుత్ డీఈ హుస్సేన్‌నాయక్ కోరారు. మండలంలోని సాగరంలో ట్రాన్స్‌పార్మర్‌ను డీఈ సోమవారం ప్రారంభించారు.

ఎమ్మెల్యే పూజలు



చిల్పూర్: గ్రామ ప్రజలకు రేణుకా ఎల్లమ్మ ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. చిన్నపెండ్యాలలో నిర్వహిస్తున్న శ్రీ కంఠమహేశ్వరస్వామి ఉత్సవాల్లో రెండో రోజైన సోమవారం ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఎల్లంభట్ల కరుణాకర్ శర్మ వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. గౌడ సంఘం నాయకులు తాళ్లపల్లి సాంబయ్యవెంకటేశ్వర్లు గౌడ్, పూజారి రాజ్‌మోహన్, రామనారాయణ, కోశాధికారి తాళ్లపల్లి క్రాంతికుమార్‌గౌడ్, బాలమల్లు, మొగిళి, గట్టు రవి పాల్గొన్నారు.

ఆటోస్టాండ్ స్థల పరిశీలన

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక బస్టాండ్ వద్ద కృష్ణాజీగూడెం, ఫతేపూర్, పల్లగుట్ట గ్రామాలకువెళ్లే ఆటోలను నిలిపే ఆటోస్టాండ్‌ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సోమవారం పరిశీలించారు. బస్టాండ్ సమీపాన అంబేడ్కర్ సర్కిల్ వద్ద ఆయా గ్రామాలకు వెళ్లే ఆటోలను నిలిపే విషయమై సమస్య తలెత్తగా విషయాన్ని ఆటోయూనియన్ కార్మికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ట్రాఫిక్‌కు ఎలాంటి సమస్య రాకుండా బస్టాండ్ సమీపాన అంబేద్కర్ సర్కిల్ వద్ద క్రమపద్దతిలో ఆటోలను నిలుపుకోవాలని నాయకులకు సూచించారు.

నేడు సమీక్ష

పాలకుర్తి టౌన్: శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఈనెల 12 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించే చండికా అమ్మవారి ప్రతిష్ఠ, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరుకానున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం

క్యాలెండర్ ఆవిష్కరణ

బచ్చన్నపేట: రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆ సంఘం నూతన డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించడంతోపాటు డీఏలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సంతోష్, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు దేవేందర్, నర్సింహులు, సుధాకర్‌తోపాటు పాల్గొన్నారు.

నిత్యావసరాల అందజేత

జనగామ రూరల్: పట్టణానికి చెందిన రొద్ద మధు జ్ఞాపకార్థం కుమార్తె సౌమ్య అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో పేదలకు బియ్యం నిత్యావసర సరుకులు అందజేశారు. మంతెన మణి, వంగ బీంరాజ్, కిట్టు, నర్సింహులు పాల్గొన్నారు.

హాథ్ సే హాథ్ జోడో యాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

కొడకండ్ల/పాలకుర్తి/దేవరుప్పుల: రాహూల్‌గాంధీ జోడో యాత్ర సందేశాన్ని ప్రజల్లో తీసుకెళ్లేందుకై వనదేవతల సాక్షిగా ములుగు నియోజకవర్గంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రారంభించిన హాథ్‌సే హాథ్ జోడోయాత్రకు జిల్లా నుంచి కాంగ్రెస్ శ్రేణులు సోమవారం తరలివెళ్లారు. నాయకులు రాజేష్‌నాయక్, సురేష్‌నాయక్,, గిరగాని కుమారస్వామి, రాపాక సత్యనారాయణ, గంగు కృష్ణమూర్తి, పెద్ది కృష్ణమూర్తి, ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు.

కుట్టు మిషన్ వితరణ

జనగామ రూరల్: లియోక్లబ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో లియో శ్రీరామ్ రాంతేజ పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులు శ్రీరాం శ్రీనివాస్– సంధ్యారాణి పట్టణంలోని వీవర్స్ కాలనీకి చెందిన తౌడు కృష్ణవేణికి సోమవారం కుట్టు మిషన్‌ను అందజేశారు. పూర్వ రీజియన్ చైర్మన్ ఏనుగు నర్సిరెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు, శ్రీనివాస్, రుక్మిణి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావాలని పూజలు

స్టేషన్‌ఘన్‌పూర్: కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సీఎం కావాలని కోరుతూ కాంగ్రెస్ ఉమ్మడిజిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ సోమవారం మేడారంలో శ్రీ సమ్మక్క–సారలమ్మ గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

అవగాహన

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని అచల యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం 4వ గీతాయజ్ఞం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మహారాజయోగి శ్రీ బ్రహ్మానంద శ్రీధరస్వామి భక్తులకు విజ్ఞాన యోగంపై అవగాహన కల్పించారు. శ్రీమద్భగవద్గీత 4వ అధ్యాయం విజ్ఞాన యోగంపై గత 11 రోజుల పాటు సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు భక్తులకు వివరించడం జరుగుతుందన్నారు.

బుర్రకథ కళాకారుడు మల్లయ్య మృతి



దేవరుప్పుల: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రజాచైతన్యం కలిగించేందుకు పాటుపడిన ప్రముఖ బుర్రకథ కళాకారుడు వయ్య రాజారామ్‌తో పాటు ప్రదర్శనలిచ్చిన దేవరుప్పులకు చెందిన నీరటి మల్లయ్య(89) మృతి చెందారు. కళాకారుడితోపాటు గ్రామ సేవకుని(షెక్సింద్)గా సేవలందించిన మల్లయ్య మృతి పట్ల సర్పంచ్ రమాదేవినర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ దశరథ, ఎంపీటీసీ రేణుక కిష్టయ్య, తదితరులు సంతాపం తెలిపారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

బచ్చన్నపేట: చికిత్స పొందుతున్న మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని నక్కవానిగూడెంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పయ్యావుల రేణుక(35) గత కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతుంది. కడుపునొప్పి ఎక్కువకావడంతో భరించలేక గత నెల 25వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ల సూచన మేరకు వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది.

కళాకారుడు సునీల్‌కు నంది అవార్డు

పాలకుర్తి: మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన కళాకారుడు చెరిపెల్లి సునీల్ నంది అవార్డు అందుకున్నారు. ఆదివారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అవార్డును సునీల్‌కు ప్రదానం చేశారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

బచ్చన్నపేట: గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని.. అప్పుడే అన్నిట్లో గ్రామం ముందంజలో ఉంటుందని బండనాగారం జీపీ కార్యదర్శి భరత్‌కుమార్ అన్నారు. సోమవారం ఇంటింటికి తిరిగి ఇంటి, నల్లా పన్నులు వసూలు చేశారు. కారోబార్ ఎర్రోజు శ్రీనివాస్, జీపీ సిబ్బంది మానేపల్లి బాలరాజు తదితరులు ఉన్నారు.

ఎన్నికల బడ్జెట్‌గా రాష్ట్ర బడ్జెట్

పాలకుర్తి టౌన్: రాష్ట్ర బడ్జెట్‌ను పూర్తిగా ఎన్నికల బడ్జెట్‌గా రూపొందించారని సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్‌రాజా అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై అయన మండల కేంద్రంలో మాట్లాడారు. రూ.2,90,396 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వాస్తవాల్ని దాచిపెట్టారని అన్నారు.